విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 08, మే 2023

900కోట్ల డ్రిప్పు ఇరిగేషన్ ప్రాజెక్టును గాలికి వదిలేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఉరవకొండ : తక్కువ నీటితో పంటలు పండించే డ్రిప్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గత తెలుగుదేశం ప్రభుత్వం 900కోట్ల రూపాయల నిధులు కేటాయించి పనులు ప్రారంభించిందని 90శాతం పనులు కూడా పూర్తి చేసిందని పది శాతం పనులు పూర్తి చేయడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని దీనివల్ల మెగా డ్రిప్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని సీపీఐ అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఆదివారం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో డ్రిప్ ఇరిగేషన్ పనులు కోసం నిలువ ఉంచిన సామాగ్రి గోడను సీపీఐ నాయకుల బృందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న అనంతపురం జిల్లాలో రైతులను ఆదుకోవడానికి బిందు సేద్యంతో పంటలు పండించుకునేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వం ఉరవకొండ ప్రాంతంలో 50వేల ఎకరాలకు డ్రిప్ ద్వారా నీటిని అందించే పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన 10శాతం పనులు పూర్తి చేసి రైతులకు సామూహిక డ్రిప్పు లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతిలో నీటిని అందించాల్సి ఉండగా గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టకపోవడంతో కోట్లాది రూపాయల విలువచేసే సామగ్రి మొత్తం నిరుపయోగంగా పడి ఉందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో రైతుల పొలాల్లోనే కళ్ళ ఎదుట హంద్రీనీవా, పీఏబీఆర్, హెచ్ఎల్‌సి కాలువలకు సంబంధించిన నీరు పారుతున్నప్పటికీ రైతుల పొలాలకు మాత్రం నీరందడం లేదని అన్నారు. తమది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్నప్పటికీ గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో జిల్లాలో ఒక్క ఎకరాకి కూడా అదనంగా సాగునీటిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సకాలం లో వర్షాలు రాక రైతులు సాగుచేసిన పంటలుకు దిగుబడి రాకపోవడం అర కొరగా దిగుబడి వచ్చిన పంటలకు కూడా గిట్టుబాటు ధర లేక పంట పెట్టుబడులకు చేసిన అప్పు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అనంతపురం జిల్లాకు వర ప్రసాదం అయినా హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీ పనులు కూడా ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో రైతులలో తీవ్ర నిరాశ

నెలకొన్నది అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాక కూడా సాగునీటిని అందిస్తామని చెప్పిన ప్రభుత్వం హామీలన్నిటిని కూడా గాలికి వదిలేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు కూడా దిష్టిబొమ్మల మిగిలిపోయాయి అన్నారు. వీటి వల్ల రైతులకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు జిల్లాలో అకాల వర్షాల వల్ల పెద్ద ఎత్తున పండ్లతోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని వారి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందించడంలో కూడా ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పంటను నష్టాలుకే రైతులు అమ్ము కుంటున్నారని పేర్కొన్నారు. అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరవాలని తక్షణమే డ్రిప్పు, హంద్రీనీవా కాలువ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ,రైతు సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, రైతు సంఘం జిల్లా నాయకులు గోపాల్, సీపీఐ నాయకులు సుల్తాన్, మల్లికార్జున, రైతు సంఘం నాయకులు నాగరాజు, పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టాయి

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వివిధ కార్పొరేషన్ల నిధులు పక్కదారి పట్టాయని సీపీఐ అనుబంధం చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య విమర్శించారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో చేతి వృత్తిదారుల సమాఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షుడు హరి కృష్ణఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లింగమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేషన్ల నిధులు పక్కదారి మళ్లించి చేతి వృత్తిదారులను రోడ్డున పడేశారని వైసీపీ ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు.గతంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రజక, నాయి బ్రాహ్మణ,కుమ్మరి,కమ్మరి, వడ్రంగి ,స్వర్ణకారులు, మత్స్యకారులు, గీత కార్మికులతో పాటు పలు రకాల వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న బడుగు వర్గాలకు సొసైటీల అనుసంధానంతో ఋణాలు మంజూర్యే వని గుర్తు చేశారు. అయితే వైసీపీ హయంలో ఋణాలు దక్కక పోవడంతో చేతివృత్తిదారుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి

వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హెూదాలో పాదయాత్ర చేస్తూ చేతి వృత్తిదారులను అన్నివిధాలా ఆదుకుంటానని నమ్మబలికాడని నేడు అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పాడని ఏకరువు పెట్టారు. వెంటనే బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసి చేతి వృత్తి దారులకు రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యానిర్వాక అధ్యక్షుడు బంగారు బాష,నాయకులు వెంకట,వెంకట నారాయణ, గీత కార్మికుల సంఘం నాయకుడు ప్రసాద్ గౌడ్,నాయకులు ఆదినారాయణ,వెంకటేశు, గోవింద రాజులు, రవి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలోని జి.కొట్టాల గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు సందర్శించారు. అనంతరం సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు నివాసంలో విందు చేశారు. ఈ గ్రామంలో రైతులకు పాడి పంటలు బాగా పండాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామంలో ఏ కీడు జరగకుండా ఉండేందుకు గంగమ్మ జాతర అత్యంత వైభవంగ్రామస్తులు జరుపనున్నట్లు డి.జగదీష్ తెలిపారు. ఆదివారం గుంతకల్లు మండలంలోని జి.కొట్టాల గ్రామంలో రెండు సంవత్సరాలకు, మూడు సంవత్సరాలకు, ఏడు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ జాతర నిర్వహిస్తుంటారు.చుట్టు పక్కల వివిధ ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. గ్రామం సుఖశాంతులతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని గ్రామంలో ఏ కీడు కలగకుండా ఉండాలని గ్రామస్తులు తలపై కుంభాలను పెట్టుకుని ఆనవాయితీగా పుజలు జరుపుకుంటూ అమ్మ వారి ఆలయం వద్ద పోతులను బలిదానం చేసి ఊరు దేవరను అత్యంత వైభవంగా గంగమ్మ జాతరను జరుపుకుంటారు.అలాచేస్తే కొలిచిన వారికి అమ్మవారు వరాలనిస్తుందని భక్తుల నమ్మకం. సీపీఐ వట్టణ కార్యదర్శి గోపీనాథ్ , సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సీపీఐనాయకులునాగేంద్ర,గురుస్వామి,వెంకట్‌నాయక్,అఖీల్,దౌలాపాల్గొన్నారు

వివాహానికి హాజరైన జెసిపిఆర్

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని చందన లక్షుం పల్లి గ్రామానికి చెందిన దాసరి చంద్ర కుమారుడు రాజశేఖర్ వెడ్స్ అనిత వివాహానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకుడు చలమారెడ్డి గృహానికి వెళ్లి యోగ క్షేమ సమాచారాలు అడిగి, స్థానిక రాజకీయ పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెసిపిఆర్ వెంట మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, చలమారెడ్డి, రవికుమార్ రెడ్డి, పరిమి చరణ్,అమిలినేని సత్య, నీలకంఠారెడ్డి, తదితరులు వున్నారు.

మురుగునీటి దుర్వాసన కనపడలేదా?

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద మురుగు నీటి కాల్వలో మురుగునీరు ముందుకు సాగక ముక్కు దూలాలు పగిలే విధంగా దుర్వాసనతో వెదజల్లుతోందని ఆ కాలనీ ప్రజలు కార్యాల యానికి వచ్చి వెళ్లే ప్రజలు వాపోతున్నారు. మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే సబ్ రిజిస్టర్ కార్యాలయం, పక్కనే కోర్టు, తాసిల్దార్ కార్యాలయం, సబ్ జైల్ ఉంది. అంతేకాకుండా ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు వెళ్లాలన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందర రహదారిలో వెళ్లాల్సిందేన న్నారు. అలాంటి రద్దీ ప్రాంతంలో మురుగునీరు దుర్వాసన వెదజల్లుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంఎంతవరకు సమంజసం అన్నారు. ప్రస్తుతం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అని ప్రభుత్వం కొనసాగిస్తూ ఉంది.అలాంటి సమయంలో నిత్యం మున్సిపల్ అధికారులే కాకుండా సచివాలయ అధికా రులు వాలంటీర్లు ఆ మురుగునీటి కాల్వ రహదారి వెంట తిరుగుతూ ఉంటారు. కానీ ఈ మురుగునీటి దుర్వాసన కనపడలేదా అని పలువురు ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీరు ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టి మురుగునీరు దుర్వాసన వెదజల్లకుండాశాశ్వత పరిష్కారం చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

వివాహానికి హాజరైన మాజీ మంత్రి

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని కందేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పంపావతి వివాహం స్వగృహంలో జరిగింది. వివాహానికి హాజరైన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు వదువదులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, తెలుగుదేశం నాయకులు శివప్ప, సుంకన్న, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిల్లల కోసం బైబిల్ స్కూల్

విశాలాంధ్ర-కనేకల్లు : కనేకల్ మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపానగల సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ రెవరెండ్ సాకే మత్తయ్య నేత్రుత్వంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు 450మంది పిల్లలుకు వెకేషన్ బైబిల్ స్కూల్ నిర్వహించనున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనే పిల్లలకు ఉచిత వసతి, భోజనం, బైబిల్ పాఠ్యాంశాలు, ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులలో దేవుని వాక్యం బోధించి చెడు అలవాట్లు దొంగతనం, కుళ్ళు కుతంత్రాలు మోసం,అసూయ, పాపం, మొదలగు పనులు, ఎలా వీడు నాడాలి, అందరిని ఎలా గౌరవించాలి, ఎలా ప్రేమించాలి, దేవుని వాక్యములు, పాటలు, బైబిల్‌లోనే గొప్ప ప్రవక్తల గురించి, కథలు, మొదలగు,విషయాలు సంఘం, కుటుంబం, చదువు బంధువుల, ఆరోగ్యం పరిశుభ్రత పై నాలుగు రోజులు మంచి అనుభవజ్ఞులు తో ఉన్న పాస్టర్లతో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తున్న తల్లిదండ్రులు ఈ శిక్షణ కార్యక్రమానికి కులం మతం అతీతంగా మీ పిల్లలందర్నీ పంపించాలని పాస్టర్ సాకే మత్తయ్య తెలియజేయడమైనది. కార్యక్రమంలో సీయోను ప్రార్థన మందిరం పాస్టర్స్, సంఘ పెద్దలు, యవ్వనస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కూడేరు : ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు సాగుచేసిన మామిడి. వేరుశనగ ఆముదం కంది మిరప పంటలు సాగు చేసిన రైతులు

పూర్తిగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఆదివారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని చెబుతూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. రైతులకు అందవలసిన రైతు భరోసా సక్రమంగా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న రైతు భరోసా డబ్బులు ఏ మూలకు సరిపోవు అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలుగా మారి పట్టణాలకు వలస పోతున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పని దినాలు అయిపోయి పనుల దొరకక పట్టణాలకు వలసలు పోతున్నారన్నారు. 200 రోజులు పనిదినాలు.కలపించాలనారు.

క్రీడల్లో రాణిస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర - రాప్తాడు : చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎస్ఐ ఆంజనేయులు పిలుపునిచ్చారు. రాప్తాడు జెడ్పీహెచ్ఎస్ మైదానంలో ఖోఖో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈశిక్షణ ప్రారంభానికి కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, సర్పంచ్ సాకే తిరుపాలు, పీడీ బి.ప్రభాకర్ హాజరయ్యారు. ఎస్ఐ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు తప్పుదోవ పట్టకుండా ఇలాంటి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలకు రాప్తాడు పుట్టినిల్లు లాంటిదని క్రీడలను ప్రోత్సహించడానికి మేము ఎప్పుడు ముందుంటామన్నారు. అదేవిధంగా రామాంజనేయులు మాట్లాడుతూ ఖోఖో క్రీడా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న వారికి ఆ ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఇందులో భాగంగా క్రీడాకారుల్లో పోషక విలువలు పెంచడానికి నెల రోజులపాటు క్రీడాకారులకు ప్రతిరోజు దండు రామాంజనేయులు కోడిగుడ్డును అందిస్తున్నారు. వైస్ ఎంపీపీ క్రీడాకారులకు షూస్ నిమిత్తం రూ.10వేలు, సర్పంచ్ తిరుపాలు క్రీడాకారుల దుస్తులకు రూ.10వేలు పదివేల ఇచ్చారని పీడీ ఎన్. కేశవమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు చిత్రా ఆది, ముని, జయ సింహ తదితరులు పాల్గొన్నారు.

12న కలెక్టరేట్ తరలిరండి

విశాలాంధ్ర - కూడేరు : వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న అనంతపురంలోని కలెక్టేటర్ వద్ద జరుగు ధర్నాకు మండలం నుండి అధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న, మండల అధ్యక్షులు తదితరులు కోరారు. ఆదివారం కూడేరులోని వి.హెచ్పి కార్యాలయంలో వికలాంగులతో సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా వికలాంగుల పింఛను పెంచాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని తదితర 37డిమాండ్‌తో కూడిన కలెక్టర్ ధర్నాకు జిల్లా నుండి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-డి. హీరేహాల్ : మండల కేంద్రంలో ఉన్న శాఖా గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీన నుంచి జూన్ 11వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపు సంబంధించిన పోస్టర్ను గ్రంథాల అధికారి హెచ్. ఉషారాణి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది చేతుల మీదుగా సమ్మర్ క్యాంపు పోస్టర్ ను ఆదివారం విడుదల చేశారు. గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ వేసవి సెలవులను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బొమ్మనహాల్ : గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు సమాజాభివృద్ధికి విజ్ఞాన పునాదులు పిల్లలలో పరానశక్తి కలిగించేలా సృజనను పెంపొందించేల కొన్నేళ్ల నుంచి వీటిలో వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఇచ్చేసారు. గ్రంథాలయాల్లో ఈ నెల 8 నుంచి జూన్ 6వ తేదీ వరకు చిన్నారులకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించేందుకు గ్రంథాలయ అధికారులు సన్నద్ధం అవుతున్నారు. పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించాలని పౌర గ్రంథాలయ శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది ఈ మేరకు జిల్లాలోని శాఖ గ్రంథాలయాలు గ్రామీణ గ్రంథాలయాలకు ఆదేశాలు ఇచ్చారు. పిల్లలు వేసవి సెలవులను సక్రమంగా వినియోగించుకునేలా చదివే అలవాటు పెంపొందేలా గ్రంథాలయాలకు వచ్చేటట్లు అలవాటు చేయడం ఆసక్తి కలిగిన పాఠ్యంతర అంశాల్లో శిక్షణ పొందేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు శిబిరం జరుగుతుంది ప్రణాళిక ప్రకారం కథలు వినడం గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం చదివిన పుస్తకాలపై సమీక్షలు ఇవ్వడం కథలు చెప్పడం స్పోకెన్ ఇంగ్లీష్ చిత్రలేఖనం వంటి అంశాలు నేర్పిస్తారు శిబిరం ముగింపు కార్యక్రమంలో పిల్లలకు బహుమతులు ఇస్తారు.

వినియోగించుకోవాలి...గంథాలయాధికారి ప్రసాద్..:. మే 8నుంచి జూన్ 6వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నాం, అందులో విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధికి దోహదపడే ఎన్నో అంశాలను నేర్పిస్తాం గ్రంథాలయాలు అవశ్యకతను తెలియజేయడంతో మంచి అలవాట్లపై అవగాహన కల్పిస్తాం 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులుశిబిరంలోపాల్గొనవచ్చుఆసక్తి కలిగినవారుఅవకాశాన్ని వినియోగించుకోవాలి.

గ్యాస్,నిత్యావసర సరకుల ధరల భారం తగ్గించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఆంధ్రాలో కూడా గ్యాస్ ధరలు తగ్గించాలని ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఆదివారం కసాపురం రోడ్డు ప్రాంతంలో మహిళా సమాఖ్య నియోజవర్గం కార్యదర్శి రామాంజనమ్మ గ్యాస్ సిలిండర్లతో నిరసన చేపట్టారు.రామాంజనమ్మ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం వంటింట్లో గ్యాస్ దరలు పెరగడంతో మంట భగ్గుమన్నదన్నారు.అయితే ఎల్పీజీ ధరలను కేంద్రం 500 వందలు తగ్గించింది.అయితే ఆంధ్రలో కూడా 500 తగ్గించాలని డిమాండ్ చేశారు.సామాన్య గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్ ధర రూ.50,కమర్షియల్‌సిలిండర్‌పైరూ.350పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. ఒక్కొక్క సిలిండర్ పై 500 తగ్గించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్దఎత్తున మహిళలతోగ్యాస్‌ధర పెంపునునిరసిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసనలో ఏపీ మహిళా సమాఖ్య సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రాప్తాడు :గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై మోయలేని భారం మోపుతున్నారని, వెంటనే పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ మండలం ఇంద్రజిత్ గుప్తా నగర్ లో టి.సుధామణి ఆధ్వర్యంలో గ్యాస్ ధరలపై ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. గౌని శారద మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర రూ.400 ఉన్న ధర ప్రస్తుతం రూ. 1200కు రూపాయలు చేరిందని, ఈ స్థితికి రావడం కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోడీ పనితీరుకు నిదర్శనమన్నారు. తాము అధికారంలోకి వస్తే నిత్యాసరాల ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పలు బహిరంగ సభల్లో తెలపడంతో ప్రజలు సంతోషపడ్డారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నిరంతరం పెంచుతూ ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ శక్తులకు ఆర్థిక విధానాలను అనుకూలంగా మలిచి ఈ దేశ సంపదను దోచిపెడు తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా నేడు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాకు పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు లక్ష్మీదేవి, వరలక్ష్మి, సుధామణి, చౌడమ్మ, కైరున్ బీ, లక్ష్మీదేవి, ఎల్లమ్మ, పెద్దక్క మాలతి, పద్మావతి, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని రథం పరిశీలన

విశాలాంధ్ర - ఉరవకొండ : అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి రథం గత వారం రోజుల క్రితం కూలిపోవడం జరిగింది. అయితే ఆదివారం అనంతపురం జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి ఆధ్వర్యంలో కూలిన రథాన్ని పరిశీలించారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రథం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నదని కొత్త రథం చేయించాలని భక్తులు పెద్ద ఎత్తున ఎనభై లక్షలు వరకు కూడా విరాళాలు అందించడం జరిగిందని అయినప్పటికీ కూడా అధికారులు కొత్త రథాన్ని తయారు చేయించడంలో జాప్యం చేశారని ఆరోపించారు. ఆలయ అభివృద్ధికి అన్నదానానికి భక్తులు అందిస్తున్న విరాళాలలో అక్రమాలు జరుగుతున్నట్లు కొంత మంది భక్తులు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారని ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేయాలన్నారు దేవాలయంలో పనిచేసే అధికారులు భక్తుల యొక్క మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలని పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా విజయవంతమవాలన్నారు. సీపీఐ ఉరవకొండ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, వజ్రకరూర్ కార్యదర్శి సుల్తాన్ ఉరవకొండ కార్యదర్శి మల్లికార్జున, రైతు సంఘం నాయకులు గోపాల్, నాగరాజు పాల్గొన్నారు అంతకుముందు వారు నరసింహస్వామి దర్శించుకున్నారు.

అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలోని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చెన్న ఆదివారం తన కుటుంబ సభ్యులు సమేతంగా మే నెల 7తేదీ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో చిరస్మరణీయమైన రోజు, ఒక గొప్ప దేశభక్తుడు దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని ధారపోసిన రోజు, దుర్మార్గ బ్రిటీష్ పాలనను ఎదిరించి పోరాడిన ఒక వీర యువకుడ్ని బ్రిటిష్ పాశవిక శక్తి పొట్టన పెట్టుకున్న రోజు, అమాయకులైన గిరిజనుల కోసం, వారి కనీస హక్కుల కోసం, వారు స్వేచ్ఛ కోసం పోరాడి, బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలచిన అల్లూరి సీతారామరాజును కాల్చి చంపిన రోజుది.సరిగ్గా 99ఏళ్ల క్రిందట, రాజేంద్ర పాలెం (కొయ్యూరు) వద్ద చింత చెట్టుకు కట్టివేసి ఆ వీర యువకుడ్ని కాల్చివేశాడు. మేజర్ గుడాల్ కేవలం 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం దేశ స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం జీవితాన్ని గర్వంగా అర్పించిన మహా వీరుడే అల్లూరి సీతారామరాజు, ఆ వీరుడ్ని, మహాత్యాగాన్ని బలిదానాన్ని స్మరించడం మనందరి కర్తవ్యం మనందరి బాధ్యత. ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర- రాప్తాడు : మండలంలోని ప్రసన్నాయపల్లి, గొందిరెడ్డిపల్లి, పుల్లలరేవు, హంపాపురం గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లను అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి ఆదివారం రాప్తాడు పోలీసు స్టేషనుకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు భంగం కలిగించరాదని సత్రప్రవర్తనతో మెలగాలని, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎస్పీతో పాటు రాప్తాడు ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

మురుగనీటి లీకేజీని పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో అండర్ డ్రైనేజీ లీకై కాలనీ అంతా మురుగునీటి మయమవుతోందని ఆ కాలనీ ప్రజలు వాపోతున్నారు. మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వసూలు మీద ఉన్న శ్రద్ధ అండర్ డ్రైనేజీ మురుగు నీటి లీకేజీ పై మురుగునీరు సమస్యలపై లేదా అన్నారు. ఈ మురుగునీటి నిల్వ ఉండడం దుర్వాసనతో దోమలు ఉత్పన్నమై కాలనీలోని మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు, మెదడువాపు లాంటి వ్యాధులు వస్తూ ఉన్నాయన్నారు.మున్సిపల్ అధికారులు అండర్ డ్రైనేజ్ మురుగునీటి లీకేజీని మరమ్మతులుచేయించిశాశ్వతపరిష్కారంచూపాలనిప్రజలు కోరుతున్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - రాప్తాడు : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో 2022- 23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వాల్మీకి/బోయ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆర్ సీ అక్కులప్ప, కోశాధికారి పవన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీలోపు నగరంలోనిసంఘమేష్ నగర్‌లో ఉన్న తమ సంఘం కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 400 పైన, ప్రైవేట్ కళాశాలలో చదివుతున్న విద్యార్థులకు 430 మార్కుల పైన వచ్చి ఉండాలన్నారు రెండో సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో 850 మార్కులు పైన, ప్రైవేటు విద్యాసంస్థల్లో 900 మార్కులు పైన సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 460 మార్కులు ఆపైన, ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 500 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు ఇతర వివరాలకు 94407 74519, 83090 90406 నంబర్లను సంప్రదించాలని కోరారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 08, మే 2023

పేదలకు సేవ చేయుటలోనే తృప్తి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పేద ప్రజలకు సేవ చేయుటలోనే తృప్తి ఉందని యువర్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వైకే. శ్రీనివాసులు, సుంకు సుకుమార్ కోశాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు నిర్వహించారు. ఈ శిబిరం యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో శ్రీ చక్ర హాస్పిటల్- కర్నూల్ వారిచే నిర్వహించబడింది. ఈ సందర్భంగా వై కే శ్రీనివాసులు సుంకు సుకుమార్లు మాట్లాడుతూ ఈ శిబిరంలో 74 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 40 మంది కంటి ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందన్నారు. వీరందరికీ కూడా ఉచితంగా కంటి ఆపరేషన్ తో పాటు అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా కంటి శుక్లములు గల వారికి ఉచిత పరీక్షలను నిర్వహించి, అర్హులైన వారికి కూడా ఆరోగ్యశ్రీ/ ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు చేయబడును వారు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ షీలా నాగేంద్ర, సభ్యులు డాక్టర్ బి.వి సుబ్బారావు, పోలా ప్రభాకర్, బిఆర్. రంగనాథం ఎస్. చాంద్బాషా, రమేష్ బాబు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఏఐటీయూసీ ఆశ వర్కర్ల జిల్లా కార్యదర్శి నాగవేణి పేర్కొన్నారు. ఆదివారం గణేష్ సర్కిల్లో ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధం ఆశవర్కర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఏఐటీయూసీ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి నాగవేణి మాట్లాడుతూ ఆశావర్కర్లు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించడం లేదని సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం 18 వేల వేతనం ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ అయినా ఆశాలకు 10 లక్షలు బెనిఫిట్ ఇవ్వాలన్నారు. నాలుగు సంవత్సరాల సంబంధించిన టీబి బకా యిలను చెల్లించాలన్నారు.

ఆశాలకు పని ఒత్తిడి తగ్గించి యూనిఫాంలు అందజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు యధా విధిగా కొనసాగించాలన్నారు.ఆశాలపై అధికారులు వేధింపులు ఆపాలని నీకా డిమాండ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏ విధమైనటువంటి పరిష్కారం చూపలేదన్నారు. ఇప్పటికైన ఆశాలను అన్ని రకాలుగా ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు పద్మ వతి, సోమలత, భాగ్యమ్మ, అనితమ్మ, తులసమ్మ, ఉమాదేవి, పాల్గొన్నారు.

మన రాష్ట్రానికి 'ఇదేం ఖర్మ'

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక పంచాయతీ రొద్దంలో

ఆదివారం దేశం నాయకులు దేశం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరించి ఇదే మీ కర్మ గోడపత్రికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ నరసింహులు, నియోజక కన్వీనర్ చిన్నప్పయ్య, మండల కన్వీనర్ నరహరి, టి ఎన్ టి యుసి నియోజకవర్గ అధ్యక్షులు వి చంద్రశేఖర్, కే చంద్రశేఖర్, చల్లా జానకి, పెద్ద చిక్కలప్ప, షరీఫ్, సి బాబు, ముత్యాలు, ఉగ్రప్ప, రాజేష్, బూదిపల్లి అంజి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

నేటి నుండి సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే శాఖ గ్రంథాలయంలో మే 8వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులు విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కే.జయరాం తెలిపారు.వేసవి సెలవుల్లో విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా గ్రంథాలయానికి వచ్చి పాఠ్య పుస్తకాలు,గ్రంథాలు పత్రికలు,వీటిని చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఈసమ్మర్ క్యాంపును ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

మద్యం తరలిస్తున్న నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు నుండి అక్రమంగా మద్యాన్ని

తరలిస్తున్న నిందితున్ని ఆదివారం అరెస్టు చేసినట్టు ఎస్సై లింగన్న తెలిపారు. బుక్కపట్నం మండలం లింగప్ప గారి పల్లికి చెందిన శ్రీనివాసులు బ్రాందీ షాప్ నుండి 30 బాటిల్లను తీసుకుని గ్రామానికి వెళుతుండగా తనిఖీలు నిర్వహించగా ఆయన వద్ద నుండి ఈ మధ్యన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆయన మీద కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్టు ఆయన తెలిపారు.

చేపల చెరువు సొసైటీ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ఓబుళదేవరచెరువు చేపల చెరువు సొసైటీ

ఎంపికను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. చేపల చెరువు సొసైటీ ప్రెసిడెంట్ గా పరిగి కృష్ణ, సొసైటీ సెక్రటరీగా బావసావపల్లి భాషు, వైస్ ప్రెసిడెంట్ గా నరసయ్య, సభ్యులుగా మండోజీ జారీఫ్ ఖాన్, ఆరుగురు డైరెక్టర్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రామచంద్ర, నరసింహులు, నాగేశ్వర, అబ్దుల్, అంజినప్ప, పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ నోటిఫికేషన్

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : ఏపీ మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశ దరఖాస్తు నోటిఫికేషన్ జారీ అయినది.ఆసక్తి కలవారు 25-05-2023లోపు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ స్వర్ణలత తెలిపారు.

ఆత్మగౌరవ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెనుకొండ: దళిత మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కీర్తిశేషులు డాక్టర్ సుధాకర్ ఘన నివాళి, అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు దామోదర సంజీవయ్య సోమవారం జయంతి సందర్భంగా దళిత నాయకులు దళితులు ఆత్మగౌరవం కోసం ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు గుర్తు చేసుకుంటూ అదేవిధంగా ఈ రాష్ట్రంలో జరిగిన దళితుల పట్ల అన్యాయంగా అన్యాయానికి గురైన ప్రాణాలే కోల్పోయిన డాక్టర్ సుధాకర్ సంతాప సభ జరుపుకుంటూ దళితులు ఐక్యత కోసం పాటుపడే విధంగా ఈ సభ ఒక నాంది పలుకుతుందని గుర్తుకు చేసుకుంటూ దళితుల పట్ల రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల తీవ్రంగా ఖండించిన అవసరం ఉన్నదని ఎంఆర్పిఎస్ పెద్దన్న తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభన ప్రతిష్టాపన

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ధ్వజస్తంభన ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు గుడికాపులు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారధి,మాజీ జెడ్పిస్తున్నప్పయ్య, నాయకులు ఎస్ నరసింహులు, యువ నాయకులు హరీష్, నాగభూషణ, నాగరాజు, రవి, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

అభ్యర్థి గెలుపునకు కృషి చేయండి

విశాలాంధ్ర - అగళి : మే 10న జరగనున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల

గెలుపునకు విశృతంగా ప్రచారం చేయాలని టెలి కాలర్స్ కు జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారధి, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరు సిటీ బొమ్మనల్లి నియోజకవర్గం లో శనివారం టెలికాలర్స్ తో మాట్లాడి ఓటర్ల తో మర్యాద పూర్వకంగా ఓట్లు అభ్యర్థించాలని, ప్రచారం ఏ విధంగా చేయాలని సూచనలు ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ప్రచారంలో పాల్గొని అభ్యర్థి సతీష్ రెడ్డి తరపున హెచ్ఎస్ఆర్ లేవుట్ థర్డ్ సెక్టార్ లో విస్తృతంగా ప్రచారం చేశారు.

'పది' ఫలితాలలో విద్యార్థుల ప్రభంజనం

ధర్మవరంటౌన్ : పట్టణంలోని సంజయ్నగర్లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి మార్కులతో జరిగిందని బాలుర పాఠశాల హెచ్ఎం. రాంప్రసాద్, బాలికల పాఠశాల హెచ్ఎం. ఉమాపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ బాలుర పాఠశాలలో 219 మందికి 149 మంది ఉత్తీర్ణత సాధించి 68శాతం నమోదు కావడం జరిగిందన్నారు. ఇందులో బి.సాయి ప్రసాద్ 586 మార్కులు, కే.హేమంత్ అండ్ జి. సాయి శ్రీహరి 579 మార్కులు, పి. లోకేష్ అండ్ జి. వెంకటేష్ 576 మార్కులు, ఎల్. జ్యోతి ఆదిత్య 575 మార్కులు రావడం జరిగిందన్నారు. 500 మార్కులకు పైగా 47 మంది కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బి ఎస్ ఆర్ బాలికల ఉన్నత పాఠశాల ఉమాపతి మాట్లాడుతూ మొత్తం 204 మంది కు గాను 146 మంది ఉత్తీర్ణత సాధించార ని, ప్రథమ స్థాయిలో 126 మంది, ద్వితీయ స్థాయిలో 12 మంది, తృతీయ స్థాయిలో 8 మంది కైవసం చేసుకున్నారని తెలిపారు. పాఠశాల ఉత్తీర్ణత శాతం 71 శాతం అని తెలిపారు. ఇందులో ఎం. పూజ 57 7 మార్కులు, ద్వితీయ హరిణి 576 మార్కులు, తృతీయలో అంజలి బాయి 574 మార్కులు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు హెడ్మాస్టర్లు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

పుట్టపర్తి: పుట్టపర్తి పట్టణంలోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్(సాయి గీత హై స్కూల్) విద్యార్థులు 10 పరీక్షల్లో ప్రతిమ స్థానం సాధించారు. పాఠశాలలో పదవ తరగతిలో 49 మంది విద్యార్థులు ఉండగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. వెంకట భార్గవ్ అనే విద్యార్థి 581 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా ఆర్ రుషిత 580 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. ఖాసీం వలి 576 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచాడు. ఈ పరీక్షలలో 500 పైగా 11 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ సాయి గీత మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణతతో ఈ ఏడాది మా విద్యాసంస్థ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు అన్నారు. ఈ ఏడాది విద్యార్థులు 92 శాతం సాదించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణతో పాటు ఉపాధ్యాయుల చక్కటి విద్యా బోధన దీనికి నిదర్శనం అన్నారు.

ధర్మవరంటౌన్: ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పట్టణానికి చెందిన మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపల్ ఎస్పీసీఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభను కనపరచడం జరిగిందని బాలికల పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి,బాలుర హెచ్ఎం పద్మావతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలికల హెచ్ఎం మేరీ వర కుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో 105 మందికి 86 మంది ఉత్తీర్ణత కాగా 82 శాతము నమోదు కావడం జరిగిందని వారు తెలిపారు. ఇందులో టి. ముబ్బసిర 584 మార్కులు, కే. ఉషశ్రీ 568 మార్కులు, ఎం. స్ఫూర్తి 566, జి. నవ్య 563, ఎం ధనుషా 562 మార్కులు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం హెచ్ఎం తోపాటు ఉపాధ్యాయ బృందం,బోధ నేతర బృందం విద్యార్థులను అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. తదుపరి బాలుర పాఠశాల హెచ్ఎం పద్మావతి మాట్లాడుతూ తమ పాఠశాలలో 116 మందికి 72 మంది ఉత్తీర్ణతతో 62 శాతం నమోదు కావడం జరిగిందని వారు తెలిపారు. ఇందులో 5 మార్కులు 11 మంది తేవడం జరిగిందని, తదుపరి ఎస్. మా భాష 576 మార్కులు, పి. వినయ్ కుమార్ 573 పి శ్రీనాథ్ బాబు 563 వి. చరణ్ సాయి తేజ 558 మార్కులు కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి హెచ్ఎం తోపాటు అధ్యాపక, ఆధ్యాపాకే తర బృందం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మవరంటౌన్: పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్ వి ద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయదుందుభి మోగించారని డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 156 మందిలో 580 మార్కుల పైన నలుగురు, 540 పైన 54 మంది విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఎం. హన్సి 588 మార్కులు, జి. లలిత ప్రియ 586, టి. శ్రీజ 584, కే. లక్ష్మీ ప్రియా 580, పి. వినీల 579, కె. మనురాజ్ 578, పి. ఉష అండ్ ఏ. భరద్వాజ్ లు 577 మార్కులు, శ్రీ మాధవ్ సాయి కిరణ్, అండ్ కే సాయి కౌశల్ 576, ఎస్. మహాలక్ష్మి 574, పి. హన్సిక 571, కె. ప్రణతి అండ్ వి. సుప్రీత 570 మార్కులు రావడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా వారు పాఠశాలలో విజయోత్సవ సభ నిర్వహించి అత్యున్నత మార్కులతో ప్రతిభ కనిపించిన విద్యార్థులు అందర్నీ కూడా డైరెక్టర్, ప్రిన్సిపాల్ తో పాటు బోధనేతర బృందము, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్ముందు మరింత అభివృద్ధిని సాధిస్తామని వారు దీమాను వ్యక్తం చేశారు.

ధర్మవరంటౌన్: పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను తో ప్రభంజనం సృష్టించిందని పాఠశాల వ్యవస్థాపకులు సెట్టిపి రామిరెడ్డి, కరస్పాండెంట్ నిర్మల జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 48 మందికి 48 మంది ఉత్తీర్ణత సాధించారని, ఇందులో 47 మంది ప్రథమ శ్రేణిలో కాగా ఒక విద్యార్థి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులు కావడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. పాఠశాలలో టా పర్లుగా టీ. భవిష్య రెడ్డి 583 మార్కులు, బి. చంటి 582 మార్కులు, బి. బిందు 579 మార్కులు, వై. కాశీక్ రెడ్డి 570 మార్కులను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా పుట్టపర్తి జిల్లాలోని పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన 11 పాఠశాలల్లో, కాకతీయ విద్యా నికేతన్ పాఠశాల మొదటి స్థానంలో ఉందని వారు తెలిపారు. అనంతరం నూరు శాతం ఉత్తీర్ణతకు కృషిచేసిన ఉపాధ్యాయులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, పేరు,పేరునా వారు కృతజ్ఞతాభివందనాలను తెలియజేశారు.

లేపాక్షి: ప్రభుత్వ పాఠశాలలో చక్కగా విద్యాబుద్ధులు నేర్చుకొని విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో 583/600 మార్కులతో లేపాక్షి మండల టాపర్ గా నిలచిన తనుజాకు పలువురు అభినందించారు. ఆదివారం ఉదయం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపల్ నీలిమ విద్యార్థి తనజను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది తోటి విద్యార్థులు విద్యార్థిని అభినందించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలకు విద్యార్థి తల్లిదండ్రులు శ్రీనివాసరెడ్డి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారిని సన్మానించారు.

చెన్నేకొత్తపల్లి: మండలంలోని మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల టాపర్గా మేడాపురం విద్యార్థి రవితేజ 581 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78 మంది గాను 55 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 12 మంది విద్యార్థులు 500 కు పైగా మార్పులు సాధించారని, రవితేజ 581/600 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు లోకనాథ్ రెడ్డి తెలిపారు.

కల్వర్టు నిర్మాణానికి చర్యలు

విశాలాంధ్ర - అగళి : మండలంలోని మధూడి గ్రామం దగ్గర తెగిపోయిన కల్వర్టు నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టానున్నారు. గతంలో కురిసిన వర్షానికి కల్వర్టు తెగి పోయి రాక పోకలకు ఇబ్బందిగా ఉన్న మధుడి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని వైస్సార్సీపీ నాయకుడు గిరీష్ గౌడ్, ఆర్ అండ్ బీ ఎస్ఈ ఓబల్ రెడ్డి దృష్టికి నాలుగు రోజుల క్రితం తీసుకెళ్లారు. రెండు నెలల క్రితం ఇనగలూరు ప్రజల సహకారంతో మట్టి వేసి బస్సులు తిరిగే ఏర్పాట్లు చేసుకున్నారు. మళ్ళీ వర్షాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బ్రిడ్జి పనులు ప్రారంభం చేయాలనీ ఎస్ఈని కోరడంతో వెంటనే వారు స్పందించారు. పాపశానిపల్లి కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డిని త్వరగా పనులు ప్రారంభం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. దింతో జె ఈ లక్ష్మీనారాయణ కాంట్రాక్టర్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి తెగిపో యినా బ్రిడ్జి ని పరిశీలించారు.బుధవారం నుండి పనులు ప్రారంబినుంచనున్నట్లు ఆయన తెలిపారు.

శుభాకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - అగళి : నియోజకవర్గంలోని పలు శుభాకార్య

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు.అగలి మండలం పూలపల్లి లో జరిగిన ఒక వివాహానికి, ఆర్కే కళ్యాణమనటపం లో కసాపురం మల్లేష్ సోదరుని కూతురు వివాహానికి, సిరా తాలుకా తొగరగుంటే ఆంజనేయ స్వామి సన్నదిలో ఒక వివహానికి, గిడిగాన హల్లి గ్రామంలో ఒక వివహానికి, దొక్కలపల్లి గ్రామంలో ఒక వివహానికి, రొళ్ళ మండలం కేంద్రంలో లక్ష్మీ ప్యాలస్ లో ఒక వివహానికి, గుడిబండ మండలం బాలేపల్లి గ్రామంలో ఒక వివహానికి, గుడిబండ మండల కేంద్రం టీటీడీ కళ్యాణమంటపమ్ లో ఒక వివహానికి,హాజరై నవ వధువు వరులను అయన ఆశీర్వాదించారు. అగలి మండలం మధుడి విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి కల్లప్ప మనుమరాలు లిఖిత వివహాము హిందూపురం పట్టణంలోని ఆర్ ఎం.ఎస్ కళ్యాణమంటపమ్ జరిగిన వివహానికి, అలాగే మడకశిర మండలం మనూరు పంచాయతీ ఎం.రంగాపురంలో ఒక వివాహానికి,మడకశిర పట్టణంలోని చంద్రమౌ శేశ్వర స్వామి సన్నిధిలో ఒక వివాహానికి, అమారపురంలో వలస మాజీ ఎంపీటీసీ నిరంజన్ గృహప్రవేశానికి, అమరాపురం మండల కేంద్రంలో టీటీడీ కళ్యాణమంటపంలో గౌడనకుంట గురుసిద్ధప్ప కూతురు వివహానికి, అలాగే అమరపురం వీరశైవా కళ్యాణమంటపంలో ఒక వివహానికి,హాజరై నవ వధువు వరులను అక్షింతలు వేసి ఆశీర్వాదించారు. ఈకార్యక్రమంలో అగలి జడ్పీటీసీ ఉమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 27వ తేదీ నుండి మే నెల 7వ తేదీ వరకు లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ వైస్ చైర్మన్ కుండా చౌడయ్య,ఆలయ డైరెక్టర్లు, దాతలు, భక్తాదుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది. ఇందులో భాగంగా చివరి రోజు ఆదివారం ఉదయం పుష్పయాగము, సాయంత్రం శయనోత్సవము (ఏకాంత సేవతో) వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి.

పుష్పయాగము, శయనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా అర్చకులు భక్తుల నడుమ ఉభయ దాతలుగా శ్రీ అన్నమయ్య సేవా మండలి వారు, పోరాల్లపుల్లయ్య, పద్మావతి, పుండరీకాక్ష, వారి శిష్య బృందం, శయరోత్సవ ఉభయ దాతలుగా అర్చకులు కోనేరాచార్యులు మకరంద బాబు భాను ప్రకాష్ పద్మశాలి సంఘం వారిచే అమ్మవారికి చీర, సారే పసుపు కుంకుమను సమర్పించారు.ఈ ఉభయ దాతలకు కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్, గుణ స్వామి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన బ్రహ్మోత్సవ వేడుకలలో భక్తాదుల నుండి గాని అర్చకుల నుండి గాని అధికారుల వద్ద నుండి గాని తెలిసి, తెలియకో జరిగిన తప్పులను ప్రా యచిత్రం నిమిత్తం దేవతలు మన్నించడానికే పుష్పయాగం చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా 12 రకాల పూలుతో, ఆరు రకాల ఆకులతో ఈ పుష్పయాగమును నిర్వహించి, పూర్ణ ఫలితం రావడానికి కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఈ కార్యక్రమ వేడుకల నిర్వాహ ణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం సాయంత్రం శయనోత్సవ కార్యక్రమంలో ఇప్పటివరకు జరిగిన బ్రహ్మోత్సవ వేడుకలలో అలసిన స్వామివారికి విశ్రాంతి నిమిత్తం చేయుటయే ఏకాంత సేవ లేదా శయ నోత్సవ వేడుక అని వారు తెలిపారు. అన్నమయ్య సేవా మండలి-పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తన లు, భజనలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉభయ దాతలను ఘనంగా సత్కరించారు. తదుపరి ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవ వేడుకలు 11 రోజులపాటు కమిటీ, దాతల సహాయ సహకారములతో నిర్వహించబడుతోందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలను విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు జగ్గా జయలక్ష్మి, పోరాల్ల పద్మావతి, సత్రశాల సత్యనారాయణ, సౌందర్య లహరి సునీత, గిర్రాజు మహాలక్ష్మి, అన్నమయ్య సేవా మండలి పోరాల్ల పుల్లయ్య,వారి శిష్య బృందం, భక్తాదులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్

వద్ద ఉన్నటువంటి అయ్యప్ప స్వామి గుడి వద్ద భగవాన్ సత్యసాయి బాబా వారి చిత్రపటం ఉంచి, పూజలు చేసి హారతులు ఇచ్చి ఆదివారం సంతకు వచ్చినటువంటి గ్రామీణ వాసులకు, యాచకులకు బీదలకు, నారాయణ సేవలో భాగంగా అంబేద్కర్ సర్కిల్లోనూ సుమారు 300మందికి అన్నదానం, వాటర్ పాకెట్లను ఇవ్వడం జరిగిన దనీ. ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు గాజుల హనుమంతప్ప, రిటైర్డ్ టీచర్ పేరు మీదుగా వారి కుమారుడు మారుతి ప్రసాదు, కుటుంబ సభ్యులు సహకరించి సేవలో పాల్గొన్నారు. మరియు సేవలో పాల్గొన్న సమితి సభ్యులకు భగవాన్ సత్య సాయి బాబా వారి అనుగ్రహ ఆశీస్సులు కలిగి, హనుమంతప్ప యొక్క ఆత్మ శాంతి కలగాలని, స్వామివారిని ప్రార్థిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు సేవ భావంతో సహకరించాలని సత్యసాయి సేవా సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు

హ్యాపీనెస్ కార్యక్రమం

విశాలాంధ్ర - హిందూపురం: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు పరమ పూజ్య రవిశంకర్ గురూజీ 68వ జన్మదిన సందర్భంగా శిష్య బృందం ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని ఎస్ డి జి ఎస్ కళాశాలలోని సెమినార్ హాల్లో, ఈనెల తొమ్మిదో తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల 30 నిమిషాలకు వరకు సాయంత్రం 6 గంటల నుండి 8:30 నిమిషాల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక రవిశంకర్ గురూజీ శిష్య బృందం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆనందం యొక్క బహుళ వ్యక్తికరంలో భాగంగా సుదర్శన క్రియ, యోగ, ప్రాణాయామం, ధ్యానం, సామూహిక క్రియలు వంటి కార్యక్రమాలతో మానసిక ఒత్తిడి నిర్మూలించి, సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రజలు పాల్గొని, మానసిక ఒత్తిడి నుండి బయటపడి, సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు ఈనెల 8వ తేదీ సాయంత్రం పరిచయ కార్యక్రమానికి హాజరై కార్యక్రమ పూర్తి వివరాలని తెలుసుకోవచ్చని వారు తెలిపారు.

హాకీ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్రస్థాయి సీఎం కప్ హాకీ పోటీలలో ధర్మవరం పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎం శ్రావణి ఉత్తమ ప్రతిభ కనబరిచి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి, ద్వితీయ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా తిరుపతిలో జరిగిన ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో విజయం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మా కళాశాలలో చదువుతోపాటు క్రీడల పట్ల కూడా మంచి నైపుణ్యాన్ని ఇవ్వడం జరుగుతోందని, విద్యార్థులు కూడా అన్ని విషయాలలో ముందంజ వేయడానికి ఎంతో కృషి చేయడం గర్వించదగ్గ విషయమని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని అయిన శ్రావణీలు ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీఉ ల్లా, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, పావని, భువనేశ్వరి, పుష్పావతి, గౌతమి, తదితర అధ్యాపకేతర సిబ్బంది కూడా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి మండలం ఇనుములపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ ఆదివారం అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తుండగా పుట్టపర్తి రోడ్ లో నాగుల కన్నము వద్ద తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై లింగన్న తెలిపారు. వంక పేరు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తుండగా ఆ ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి

117 వ కళ్యాణ బ్రహ్మరథోత్సవ మును జయప్రదం చేయాలని ఆదివారం వెంకటేశ్వర స్వామి ఆవరణ నందు ఆలయ కమిటీ పెద్దలు బ్రహ్మోత్సవాల నిర్వహణ కమిటీ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన గోడపత్రికలను ప్రచార పత్రికలను విడుదల చేశారు. ఈ బ్రహ్మోత్సవాలు 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆరు రోజులపాటు నిరాటంకంగా పూజలు నిర్వహించబడునని, 9వ తేదీ పంచామృత అభిషేకంతో ప్రారంభమై 14వ తేదీ విశ్వరూప దర్శనంతో ముగింపు కార్యక్రమం ఉంటుందని, కావున పెనుకొండ ప్రాంతంలోని ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమాలను హరినాథ్ కుటుంబ సభ్యులు ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణను ప్రతి ఏడాది నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి నాగరాజు, ప్రగతి శ్రీనివాసులు, పూర్ణచంద్ర, రంగనాథ్, ప్రధాన అర్చకులు రామకృష్ణ మాచార్యులు, రమేష్ స్వామి పాల్గొన్నారు.

నేత్ర పర్వముగా ఉట్ల పరస

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ గ్రామంలో ఆదివారం అక్కమ్మ దేవి జాతరలో భాగంగా సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ ఆధ్వర్యంలో నేత్రపర్వముగా ఉట్ల పరస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువత ఉట్ల మాను ఎక్కేందుకు ఎగబడ్డారు. అందులో కోతుల రమేష్ పైకెక్కి విజేతగా నిలిచాడు. దీంతో ఆలయ కమిటీ వారు అతన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు భక్తాదులు పాల్గొన్నారు.